ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 112 గురువారం 24-04-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..



## తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

### ఉత్తర తెలంగాణలో 45 డిగ్రీలకు చేరిక

**హైదరాబాద్,ఏప్రిల్ 23:** తెలంగాణలో భారీ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడించింది. ఉత్తర తెలంగాణ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాలకు రెడ్అలర్ట్ ప్రకటించింది. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ పేర్కొంది. రెడ్ అలర్ట్ జారీ చేసిన తొమ్మిది జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాత్రి కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వడగాల్పుల ప్రభావం ఉందని.. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, జిల్లాలకు వడ గాల్పుల హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది.

## బాధిత కుటుంబాలకు ఓదార్పు

### అండగా ఉంటామన్న అమిత్ షా


**శ్రీనగర్,ఏప్రిల్ 23:** పహల్గామ్ బాధిత కుటుంబాలతో శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళులర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8-10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5-7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు- సమాచారం.



# ఉగ్రవాదులను ఊరికే వదలం

### తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

### ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 23:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు బదులు తీర్చుకుంటామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని.. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటు-ంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టు-ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి.

# సింధు జలాలు బంద్



- 1960 నాటి సింధు జలాల ఒప్పందం అమలును నిలిపేసిన భారత్
- వాఘా-అట్టారీ సరిహద్దు చెక్ పోస్ట్ తక్షణం మూసివేత
- సార్క్ వీసా మినహాయింపు కింద పాకిస్థానీలకు భారత్‌లోకి
- ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో సీసీఎస్ భేటీ
- నేడు అఖిల పక్ష సమావేశం నిర్వహించాలని భేటీలో నిర్ణయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 23:** కశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రదాడిని భారత ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. దాడి వెనుక ఉన్న పాకిస్థాన్‌తో సంబంధాలపై అత్యంత కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్ దాహార్తిని తీర్చే సింధు జలాల ఒప్పందాన్ని రద్దు చేసేసింది. వాఘా-అట్టారీ సరిహద్దును తక్షణం మూసివేసింది. పాక్ జాతీయులకు భారత్‌లోకి ప్రవేశాన్ని నిషేధించడంతోసహా మరిన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఆయన నివాసంలో బుధవారం సాయంత్రం 'భద్రతపై క్యాబినెట్ కమిటీ (సీసీఎస్)' సమావేశమైంది. ఉగ్రదాడిని తీవ్రపదజాలంతో ఖండించింది. దాడిలో మృతి చెందినవారి కుటుంబాలకు సానుభూతి తెలిపింది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. పహల్గాంలో పర్యటించి వచ్చిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా.. అక్కడి పరిస్థితి గురించి భేటీలో వివరించారు. ఈ దాడికి పాల్పడినవారిని, అందుకు ప్రేరేపించినవారిని తీవ్రంగా శిక్షించేంతవరకూ విశ్రమించకూడదని సమావేశం నిర్ణయించింది. పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని త్రివిధ దళాలకు సూచించింది.కాగా.. పహల్గాం ఉగ్రదాడిపై గురువారం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కూడా ఈ భేటీలో నిర్ణయించారు. సీసీఎస్ సమావేశం ముగిసిన అనంతరం.. అందులో తీసుకున్న కీలక నిర్ణయాల గురించి విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వెల్లడించారు. అవేంటంటే..

ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో 1960లో కుదుర్చుకున్న సింధు జలాల ఒప్పందం అమలు నిలిపివేత. ఈ నిర్ణయంతో.. సింధు, దాని ఉపనదులైన జీలమ్, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నుంచి పాకిస్థాన్‌కు నీటి సరఫరాను ఆపేస్తారు. సీమాంతర ఉగ్రవాదానికి మద్దతును పాక్ విశ్వసనీయంగా, కచ్చితంగా నిలిపివేసేదాకా ఈ ఒప్పందం అమలు కాదని భారత్ ప్రకటించింది.

వాఘా-అట్టారీ వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్ తక్షణ మూసివేత. సరైన పత్రాలతో ఆ దారి గుండా ఇప్పటికే భారత్‌లోకి ప్రవేశించినవారు మే1లోపు అదే మార్గంలో వెళ్లిపోవాలని ఆదేశించింది.

సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాక్ జాతీయులకు భారత్‌లోకి ప్రవేశం నిషిద్ధం. ఇప్పటికే అలా వచ్చినవారి వీసాలు రద్దయిపోతాయి. ఈ మినహాయింపు కింద భారత్‌లో ఉన్న పాక్ జాతీయులందరూ 48 గంటల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాల్సి ఉంటుంది. న్యాయమూర్తులు, చట్టసభల సభ్యులు, సీనియర్ అధికారులు, వాణిజ్య ప్రముఖులు, పాత్రికేయులు, క్రీడా ప్రముఖులు.. ఇలా 24 కేటగిరీలకు చెందిన ప్రముఖులు సార్క్ దేశాల మధ్య వీసా రహిత ప్రయాణం చేసేందుకు వీలుగా 1992లో ఈ పథకాన్ని ప్రారంభించారు.

# పార్టీ పదవుల్లో సీనియర్లకే పెద్దపీట

### పిసిసి అబర్వర్ల సమావేశంలో మీనాక్షి వెల్లడి

### సమావేశానికి రానివారి పేర్లు తొలగింపు




**హైదరాబాద్,ఏప్రిల్ 23:** కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు- పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

### బాధితులకు అండగా గులాబీ జెండా

### రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కెటిఆర్

### కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళ



**వరంగల్,ఏప్రిల్ 23:** తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు.

## కాశ్మీర్ నుంచి పర్యాటకులు తిరుగుప్రయాణం

### శ్రీనగర్ నుంచి ప్రత్యేకంగా విమానాల ఏర్పాటు

### 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది వెనక్కి

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

**శ్రీనగర్,ఏప్రిల్ 23:** ప్రశాంతత చోటుచేసుకున్న కాశ్మీర్‌లో మరోమారు పర్యాటకులు వీడుతున్నారు. ఎంతో ఆనందంగా గడుపుదామని వచ్చిన యాత్రికులు ఇక్కడి నుంచి స్వస్థలాలకు బయలుదేరరు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి భయభ్రాంతులకు గురిచేసింది. ఈ ఘటన తో వణికిపోయిన పర్యాటకులు వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని వీడుతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో ప్రజలు సొంత ప్రాంతాలకు తిరుగు ప్రయాణమయ్యారు. కేవలం 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది శ్రీనగర్‌ను వీడినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్ నుంచి పర్యటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాం. ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనగర్ ఎయిర్‌పోర్టు నుంచి 20 విమానాలు వెళ్లాయి. 3,337 మంది పర్యటకులు ఈ ప్రాంతాన్ని వీడారని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు విమానాలు అందుబాటులో ఉంచాం. టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించాం. ఇప్పటికే అన్ని ఎయిర్‌లైన్లు టికెట్ క్యాన్సిలేషన్, రీషెడ్యూల్ ఛార్జీలను రద్దు చేశాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో మనమంతా పర్యటకులకు అండగా నిలవాలని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మరోవైపు తాజా పరిణామాలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి స్పందించారు. కశ్మీర్ లోయ నుంచి అతిథులు వీడుతుంటే నా హృదయం ద్రవిస్తోందని అన్నారు. అయితే వారు ఎందుకు వెళ్లిపోవాలనుకుంటున్నారనేది నేను అర్థం చేసుకోగలను. పర్యాటకుల తిరుగు ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు- చేస్తున్నాం. కేంద్రం కల్పించిన అదనపు విమానాలతో పాటు- రోడ్డు మార్గంలోనూ ప్రయాణ సౌకర్యాలు కల్పించాం అని సీఎం వెల్లడించారు.

# అనుమతులు ఒకచోట తవ్వకాలు మరోచోట

## విచ్చలవిడిగా రాత్రి పగలు తేడా లేకుండా మట్టి మాఫియా





**తొలిసమయం, జూలూరుపాడు ఏప్రిల్ 23 :** మండల పరిధిలో రాత్రింబగళ్లు తేడా లేకుండా విచ్చలవిడిగా ఇష్ట రాజ్యముగా మట్టి మాఫియా జరుగుతుంది.క్వారీ నిర్వహణ కోసం మైనింగ్ అధికారులు కొంతమేర భూమిని కేటాయించి 20 సంవత్సరాలు క్వారీ నిర్వహణ కోసం అనుమతులు ఇచ్చారు. కానీ అనుమతులు ఇచ్చిన ప్రాంతాన్ని వదిలి మరో ప్రాంతంలో మట్టి తవ్వకాల కోసం గుట్టలను చెరబట్టి ప్రకృతి విధ్వంసానికి దిగుతున్నారు. క్వారీల వద్దకు వెళ్లేందుకు ఎవరూ సాహసించడం లేదు. ఎవరైనా ధైర్యం చేయాలనుకున్నా మట్టి అక్రమార్కుల బెదిరింపులకు మండల ప్రజలు భయభ్రాంతులకు గురైతున్నారు. దీనికి తోడు క్వారీల సమీపంలో సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని అక్రమ దందాకు తెరలేపారు.

ఏజెన్సీలో క్వారీ నిర్వహణ కోసం గిరిజనేతరులకు 20 సంవత్సరాల లీజ్ తో కొన్ని ఎకరాలను నిబంధనల మేరకు ఏజెన్సీలో మైనింగ్ అధికారులు క్రషర్ మిల్లు ఏర్పాటు కోసం కేటాయించారు. ఇది కూడా నిబంధనల మేరకే తవ్వకాలు చేపట్టాలని స్పష్టంగా ఆదేశించారు. అధికారుల ఇచ్చిన ప్రాంతాన్ని వదిలి ఇతర ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు సాగిస్తూ తమకు అనుమతులు ఉన్నాయంటూ మైనింగ్ అధికారులు ఇచ్చిన అనుమతులు చూపెడుతూ మండల ప్రజలను పక్కదారి పట్టించి గుట్టలను విధ్వంసం చేస్తూ పర్యావరణాన్ని చెరబడుతున్నారు. మట్టి తవ్వకాల్లో భారీ వృక్షాలు సైతం నేలకొరుగుతుండడంతో ప్రకృతి ప్రేమికులు మండలాన్ని కాపాడాలంటూ సోషల్ మీడియాలో విస్తృతంగా గుట్టలను విధ్వంసం చేస్తున్న ఫోటోలతో ప్రచారం నిర్వహిస్తుండటం గమనార్హం. ఇదంతా మండల కేంద్రానికి కూతవేటు దూరంలో జరుగుతున్నా, నిత్యం రెవెన్యూ కార్యాలయం మీదుగా భారీ వాహనాలతో మట్టి లారీలు రాకపోకలు సాగిస్తున్నా అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనక ఆంతర్యం ఏమిటో అని అంతా చర్చించుకుంటున్నారు.

**తవ్వకాలపై ఉన్నతాధికారులకు నివేదిక**

ఈ విషయమై జూలూరుపాడు తాసీల్దార్ స్వాతిబిందును వివరణ కోరగా వీరభద్రపురం సమీపంలోని గుట్టల్లో ఉన్న పట్టా భూమిని 20 సంవత్సరాలకు లీజు తీసుకున్నారు. మైనింగ్ అనుమతులతో క్వారీ నిర్వహణ కోసం మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. పట్టా భూమి కావడం వల్ల తమ పరిధిలోకి రాదన్నారు. మైనింగ్ అధికారుల అనుమతులు ఉన్నందున రోడ్డు నిర్వహణ, క్వారీ నిర్వహణ కోసం తవ్వకాలు చేపట్టుకోవచ్చని తెలిపారు. తవ్వకాలపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి, ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు ఆమె తెలిపారు.



## బాద్యతలు స్వీకరించిన న్యాయమూర్తులు

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 23**



కొత్తగూడెం లీగల్ : తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జిగా ఎస్. సరిత పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి పాటిల్ వసంత్ నుండి ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటికే సికింద్రాబాద్ ఫ్యామిలీ కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఆమె, బదిలీపై కొత్తగూడెం చేరుకున్నారు. అలాగే, కే. కిరణ్ కుమార్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి మీరా ఖాసీం నుండి ఆయన పదవిబాధ్యతలు చేపట్టారు. వీరు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో మొదటి అదనపు జడ్జిగా పనిచేశారు. ఈ ఇద్దరు న్యాయమూర్తులు బుధవారం బాధ్యతలో చేరగా కొత్తగూడెం స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు మోహన్ దాస్, కిరణ్ కుమార్, జిల్లా న్యాయశాఖ అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, నిమ్మల మల్లికార్జున్ శు భాకాంక్షలు తెలిపారు.

## ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**తొలిసమయం, ఇల్లందు ఏప్రిల్ 23**

ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా వేసవి సెలవుల్లో విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఇంగ్లీష్, లెక్కలు సబ్జెక్ట్ ల్లో ప్రాక్టీస్ చేసుకునే విధంగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఎస్ జి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ చేతుల మీదుగా జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ ఉమెన్స్ గిల్డ్ జిల్లా కో -ఆర్డినేటర్ ఎం.జ్యోతి రాణి, ఇన్చార్జి హెచ్ఎం జరపల పద్మ, ఐఆర్పి టీచర్ నీరజ షారోన్, అంగన్వాడీ టీచర్స్ విజయ లక్ష్మి, విజయ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## జమ్ము కాశ్మీర్ ఉగ్ర దాడికి ఖండన

**తొలిసమయం, ఇల్లందు ఏప్రిల్ 23**



కొత్తగూడెం: జమ్ము కాశ్మీర్లోని పహల్గంలో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తూ కొత్తగూడెం పట్టణంలోని 10వ వార్డు మాజీ కౌన్సిలర్లు మునిగడప పద్మ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్, సీనియర్ న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. అమాయకులైన పర్యటకులపై ఉగ్రవాదుల దాడి సహించరానిదని, దీనికి ఖచ్చితమైన సమాధానం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇక కొవ్వొత్తుల ర్యాలీలో స్థానిక ప్రజలు పెద్ద అజరయ్య ,మార్తమ్మ, హేమలత ,రాజేశ్వరి, రాజ్యలక్ష్మి, పాముల కోటేశ్వరి ,సుధాకర్, జావిద్ ,కిరణ్, రాజేశ్వరరావు, మహబూబ్ ,యాకూబ్ అలీ ,తదితరులు ఎత్తున పాల్గొన్నారు.

## ఆటో, ద్విచక్రవాహనం డీ, ఇద్దరు యువతులు మృతి



**తొలి సమయం కొత్తగూడెం ఏప్రిల్ 23:** ఆటో ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు యువతులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం కొత్తపల్లి సమీపంలో చోటుచేసుకోండి, యువతులు కొత్తగూడెం మండలం దుగ్గారం గ్రామానికి చెందిన జంగా మౌనిక జంగా నవ్యలతలుగా తెలుస్తోంది యువతులు ఇద్దరు ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ముల కూతుర్లు అని సమాచారం. ఇంకా వివరాలు తెలువాల్సి ఉన్నది

## ఉగ్రదాడి పిరికిపంద చర్య

**అమరావతి,ఏప్రిల్ 23:** పహల్గామ్ ఉగ్రవాద దాడిని మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్ సీపీ పీఏసీ సభ్యులు హఫీజ్ ఖాన్ తీవ్రంగా ఖండించారు. జమ్ము కాశ్మీర్లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్యగా అవర్ణించారు.

## బండి ఎనక బండి కట్టేనే రామక్క

### ఎలుకతుర్తి పోదాము రామక్క



**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 23**

కాడెడ్లపై చలో ఎలుకతుర్తి సభకు తరలి వెళ్తున్న సూర్యాపేట రైతులు బండ్ల మీద జోరు జోరుగా వెళ్తున్న రైతు యంత్రాంగం భారత రాష్ట్ర సమితి ఎల్కతుర్తి లో నిర్వహించి తలపెట్టిన రజతోత్సవ సభకు సూర్యాపేట నియోజకవర్గం నుండి రైతులు బయలుదేరి తోరూర్ మండలానికి చేరుకున్నారు వారికి ఘన స్వాగతం పలికిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు బారాస సోషల్ మీడియా మండల అధ్యక్షులు యూత్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు

## కాశ్మీర్ ఉగ్ర దాడిని కండిస్తూ వక్ఫ్ బోర్డు పరిరక్షణా కమిటీ కొవ్వొత్తుల ర్యాలీ




**తొలి సమయం, మహబూబాబాద్ ఎప్రేల్ 23:**

జిల్లా కేంద్రంలో పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిని కండించారు. మారణ హెూమంలో మరణించిన వారికి నివాళ్ళు అర్పిస్తూ కొవ్వొత్తిన ర్యాలీ తీశారు.

## మే 7వ తేదీ హైదరాబాద్‌లో హైందవ భక్తి కళా సమ్మేళనం




**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 23**

అన్నమాచార్య కళాక్షేత్రం పీఠాధిపతులు శ్రీ విజయ శంకర స్వామి ఆధ్వర్యంలో మే 7వ తేదీ ఇందిరా పార్క్ వద్ద హైందవ భక్తి కళా సమ్మేళనం నిర్వహించనున్న నేపథ్యంలో.... భద్రాద్రి జిల్లా... ఇల్లందు పట్టణం స్టేషన్ బస్తి శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో దీనికి సంబంధించిన గోడ ప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ మే 7వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద హైందవ భక్తి కళా సమ్మేళనం నిర్వహణ ముఖ్య ఉద్దేశం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి నిత్య అఖండ హరినామ సంకీర్తన జరగాలన్న సంకల్పంతో జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హిందువులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని హైందవ భక్తి కళా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని అందులో భాగంగా అంతటా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## పేదలకు ఓఆర్ఎస్ పంపిణీ చేసిన "మునిగడప"

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 23**



కొత్తగూడెం: సిపిఐ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, సీనియర్ న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా కొత్తగూడెం బస్టాండులో పేదలకు, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందే వారికి150 మందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. నిత్యం ప్రజాక్షేత్రంలో సామాజిక బాధ్యతతో మెలిగే సీనియర్ న్యాయవాది మునిగడప వెంకటేశ్వర్లు తన వంతు సహాయర్థం పేద ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒక న్యాయవాదిగా ప్రజలకు సేవలు అందించడం తనకు దక్కిన అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది తోట మల్లేశ్వరరావు, జియో ఉల్ హసన్, సబ్బని పాపారావు మరియు ప్రభుత్వ వైద్యశాల వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి 25 ద్వారా "రైతులకు సులభతర, న్యాయపర సేవలు"

**- ఇనుగుర్తి,నెల్లికుదురు మండలాల్లో భూ భారతి చట్టం పై అవగాహన సమావేశం..**





**తొలి సమయం, మహబూబాబాద్ ఏప్రిల్ 23:**
"తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి - చట్టం 25, అవగాహన సదస్సు సోమవారం ఇనుగుర్తి, నెల్లికుదురు మండల కేంద్రం రైతువేదికలి లలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.విరబ్రహ్మచారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, ఏడి ల్యాండ్ సర్వే ఏ.నరసింహమూర్తి, స్థానిక తాసిల్దార్లు రవీందర్, కె రాజు, ఎంపిడిఓలు హరిప్రసాద్, బాలరాజు తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు" ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన భూభారతి చట్టం 2025 ద్వారా రైతులకు సులభతరమైన, న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు, ఈ చట్టంలో ఉచిత న్యాయ సేవలు, అందుబాటులో ఉన్నాయని, తమ సమస్యను దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని, వివిధ స్థాయిలలో నిర్ణీత సమయాలలో దరఖాస్తులను క్షేత్రస్థాయి లో పరిశీలించి రైతుకు న్యాయం చేయడం జరుగుతుంది అని అన్నారు. భూముల సమస్య సులభంగా పరిష్కారం కోసం మార్పులు చేర్పులు (వేకేంద్రీకరణలు ) చేయడం జరుగుతుందన్నారు. గత ధరణి పోర్టల్ లలో రెవెన్యూ అధికారులకు ఏమాత్రం అధికారాలు, అవకాశం లేకుండా ఉండేదని తెలిపారు. నూతన చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించుకోవడం కోసం సన్నాహాలు చేస్తుందన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలో నూతన రికార్డుల నిర్వహణకు సులభతరంగా ఉంటుందని సూచించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి మాట్లాడుతూ గత ధరణి సమయాలలో రైతులు చిన్న చిన్న భూ విషయాలకు చాలా ఇబ్బందులు పడేవారని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం 2025, ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన సేవలు అందిస్తామన్నారు. రెవెన్యూ సదస్సుకు హాజరైన కొంతమంది రైతులు అడిగిన ప్రశ్నలకు అదనపు కలెక్టర్, కలెక్టర్ సమాధానాలు ఇచ్చి రానున్న గ్రామసభల ద్వారా తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా కోరారు. సదస్సుకు హాజరైన రైతులు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025, మంచి నిర్ణయం అని రైతులు కొనియాడారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాస్, స్థానిక డిప్యూటీ తాసిల్దారులు, పంచాయతీ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తి బీఆర్ఎస్ కీలక నేత డాక్టర్ పీఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక..

**తొర్రూరు తొలి సమయం ఏప్రిల్ 23**
తొర్రూరు మండలం బీఆర్ఎస్ కీలక నేత డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్ రావు గురువారం గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు మరియు పాలకుర్తి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డిల ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ లో చేరారు. తన 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో 20 సంవత్సరాలు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన పార్టీలో కొనసాగి తన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షతో మరియు ప్రజలకు అధికార పార్టీలో ఉండి సేవలు అందించాలని చేరాను అన్నారు.

ధ్రుడసంకల్పంతో పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లో సేవ చేయాలనే దుడసంకల్పంతో ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలు 40 ఏళ్ల రాజకీయ చాణక్యుని ఓడించి భారీ మెజారిటీతో గెలిచిన వారికి సరైన సలహాలు సూచనలు ఇచ్చేవారు పార్టీలో లేకపోవడం ఏ కాకుండా పక్క వారిపై చాడీలు చెబుతూ నియోజకవర్గ అభివృద్ధి కుంటూ పడిపోయేందుకు ఝాన్సీ రెడ్డిలకు చెడ్డ పేరు తీసుకువచ్చే నేతలే ఉండడం వల్ల ఝాన్సీ రెడ్డి మేడం అందరిని పక్కనపెట్టి అభివృద్ధి కోసం తాపత్రయపడి నన్ను పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది అన్నారు నేను ఆ పార్టీలో చేరి పార్టీకి ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. అయితే తొర్రూర్ తొర్రూరు ప్రాంతంలో డాక్టర్ గురించి మంచి అభిప్రాయాలు ఉన్నాయి వైద్య సేవలు విద్యాసేవలు అందించడమే కాకుండా ఉత్సవ్ కల్చరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడంలో ముందున్నాడని తెలుసుకున్న ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావును ఆహ్వానించినట్లు తెలుస్తోంది పార్టీలో చేర్చుకుంటే తొర్రూరు ప్రాంతమే కాకుండా నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి పదంలో నడిపిస్తారని ప్రజల్లో టాక్ నడుస్తోంది ఈ విషయంపై డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావును వివరణ కోరగా 20 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీలోనే ఉండి అంతే కాకుండా మాజీ మంత్రి దయాకర్ రావు తో 18 సంవత్సరాల మీ ప్రయాణంలో ఎందుకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అడగగా ప్రాంత అభివృద్ధి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అధికార పార్టీలో ఉంటేనే ఇవి జరుగుతాయని నమ్మి,సేవా దృక్పథం తో రాజకీయాల్లోకి వచ్చిన ఝాన్సీ రెడ్డి యశస్విని రెడ్డిలకు సలహాలు సూచనలు ఇచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకే పార్టీలో చేరుతున్నానని తెలిపారు.

**ఎంపీ పోరిక బలరాం నాయక్ మాతృమూర్తి మొదటి వర్ధంతి నివాళులర్పించిన**

# ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్రనాయక్




**తొలి సమయం హన్మకొండ ఏప్రిల్ 23:**
మాజీ కేంద్ర మంత్రి మరియు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ మాతృమూర్తి మొదటి వర్ధంతి సందర్భంగా హనుమకొండ లోని నివాస గృహంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ హాజరు అయ్యారు మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు "ఒక తల్లి పాత్ర కుటుంబాన్ని ఆలోచింపజేసేలా, సంఘాన్ని ప్రభావితం చేసేలా ఉండాలి అన్నారు పోరిక బలరాం నాయక్ తల్లి అచ్చంగా అలాంటి మహానుభావురాలు అన్నారు ఆమె జీవితం, సాధించిన సద్గుణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమైనవి,అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మరియు స్నేహితులు హాజరయ్యారు. ముఖ్యంగా జిల్లా స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు, యువజన నాయకులు, మహిళా ప్రతినిధులు, సేవా సంస్థల సభ్యులు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

# తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు ప్రగతి పత్రం



**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 23**

జిపిఎస్ రామకృష్ణ పురం పాఠశాల యందు పిటిఎం సమావేశం నిర్వహించి సమావేశంలో విద్యార్థుల ప్రగతి పత్రం (ప్రోగ్రెస్ కార్డ్) తల్లిదండ్రుల సమక్షంలో ఇచ్చి విద్యార్థులు ప్రగతి ఎలా ఉన్నది? తెలుసుకోవడానికి ప్రగతి పత్రం . రామకృష్ణాపురం పాఠశాల యందు నుండి గురుకులకు అప్లై చేసిన విద్యార్థులు ముగ్గురు వీరిలో ఇద్దరికీ గురుకులనందు సీటు వచ్చినందున వారి యొక్క తల్లిదండ్రుల ఇచ్చిన రూపాయలు పాఠశాల యందు ఏర్పాటుచేసిన కిడ్డీ బ్యాంక్ నందు ఉన్న విద్యార్థులు దాచిన కిడ్డీ బ్యాంక్ లో చింత స్వేచ్ఛ నందితకు2120, గొగ్గేలా నందిత్ కు 1739 రూపాయలు అందించడం అయినది. విద్యార్థులు పొదుపు పై అవగాహన కలిగి ఉండేందుకు పాఠశాల నుండి అవగాహన కలిగి ఉండాలి అని చదువుపై శ్రద్ధ కలిగి మంచి భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకట్రాం సహోపాధ్యాయులు మీ ఊరు అబ్బాయిగారు, గ్రామ పెద్దలైన చింత నరసింహారావు గారు, మరియు గ్రామములోని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మారనున్న మానుకోట డీసీసీ పదవి

**జిల్లాలో ఆసక్తిని రేపుతున్న ఆశావహుల లిస్టు..**

**తొలి సమయం, మహబూబాబాద్ ఏప్రిల్ 24:**





మొత్తం రాష్ట్రంలోనే డీసీసీ ప్రసిడెంట్ పదవులు మారనున్నాయి అని ఓ లిస్టు సోషల్ మీడియా లో చక్కర్లు కొడుతోంది. జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో సర్వత్రా ఆసక్తిని రేపుతోంది. ఆ లిస్టు వివరాలు ఇలా ఉన్నాయి 2పేర్లను సూ చిస్తోంది. ప్రధమ ప్రాధాన్యత గా వెన్నం శ్రీకాంత్ రెడ్డి ద్వితీయ ప్రాధాన్యతగా నూనావత్ రాధ కు అవకాశం వస్తున్నట్లు తెలియజేస్తోంది, అయితే, డీసీసీ అధ్యక్ష పదవి మార్పుతో కాంగ్రెస్ లో కాంగ్రెస్ లో మౌలిక పరిణామాలు ఎలా ఉంటాయో!వేచి చూద్దాం..

# సామాజిక సేవాభావం ఉన్నప్పుడే చదువుకు సార్ధకత..

**- జిల్లాకు మంచి పేరు తేవాలి**

**- రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 23:**
ఉన్నత చదువులు చదవడం ఒకభాగం అయితే సామాజిక సేవా భావం కలిగి ఉన్నప్పుడే ఆ చదువుకు సార్ధకత చేకూరుతుందని, జిల్లా కు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాలను ప్రకటించిన సందర్భంలో జిల్లాను మొదటి స్థానంలో నిలిపిన విద్యార్థిని విద్యార్థులకు సన్మాన కార్యక్రమం కలక్టరేట్ మందిరం లో కలక్టర్ దివాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాతో పాటు తాను బాధ్యతలు నిర్వర్తిస్తున్న అ సిఫాబాద్ జిల్లా విద్యార్థులు రెండవ స్థానంలో ఉండడం తనకు గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేయడంతో పాటు సన్మాన కార్యక్రమాన్ని పలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అవార్డులు ఇప్పిస్తామని అన్నారు ఈ సమావేశంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవిచంద్ర జిల్లా విద్యాధికారి శశికళ లెక్చరర్లు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# చలో వరంగల్ ఎలుకతుర్తి

**ఎడ్లబండ్లపై సూర్యపేట రైతులు**



**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 23**
భారత రాష్ట్ర సమితి ఎల్కతుర్తి లో నిర్వహించ తలపెట్టిన ప్రజతోత్సవ సభకు సూర్యాపేట నియోజకవర్గం నుండి ఎడ్లబండ్లపై రైతులు బయలుదేరి దంతాల పెళ్ళికి చేరుకున్నారు. వారికి దంతాలపల్లి మండల బారాస ఉపాధ్యక్షుడు పులుసు చంద్రమౌళి బారాస సోషల్ మీడియా మండల అధ్యక్షుడు చిల్ల రామకృష్ణ స్వాగతం పలికారు.

# ఆర్ట్స్ కళాశాల సమీపంలో రోడ్డు ప్రమాదం

**తొలి సమయం హన్మకొండ ఏప్రిల్ 23:**



అదుపు తప్పి డివైడర్ కి ఢీకొట్టింది అక్కడిక్కడే నమ్మిండ్ల అభిషేక్(18) యు వకుడు మృతి చెందిన సంఘటన వెలుగు చూసింది. నలుగురికి స్వల్ప గాయాలాయి,నిన్ననే ఇంటర్మీడియట్ పాస్ అయినా సందర్భంలో దోస్తులతో సెల్ఫ్ డ్రైవ్ కారులో ఉదయం వెళ్తుండంగా అందజా 3నుంచి 4గంటల సమయంలో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

**పర్కాల మాధవి రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యదళ్ళ యాదవ రెడ్డి**

**తొలి సమయం, డెస్క్ హైదరాబాద్ ఏప్రిల్ 23:**



మహబూబాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యదళ్ళ యాదవ రెడ్డి నూతనకల్ మండలం దిరుసున పెల్లి గ్రామానికి చెందిన పరకాల మాధవి రెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు, సతీమణి వియోగంతో తీవ్ర విషాదం లో ఉన్న టీవీ 9 ధర్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజుల కొత్త పెల్లి మాజీ గోవర్ధన్ రెడ్డి జగన్ బాబు తోట యాకన్న నిదాన పెల్లి ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నాటి పాలకుల పాపమే నేటి కాశ్మీర్ హింస !

దేశ విభజన తెచ్చి పెట్టిన చిచ్చు ఇంకా రావణ కాష్టంలా కాలుతూనే ఉంది. మత ప్రాతిపదికన దేశాన్ని ముక్కలు చేసిన కాంగ్రెస్ పెద్దలు ఇప్పుడు సమాధానం చెప్పడం లేదు. ఆనాడు దేశాన్ని విభజించకుండా మహాత్ముడు కూడా అడ్డుకోలేక పోయాడు. కేవలం నెహ్రూకు ప్రధాని పదవి కావాలన్న పట్టుదలతో దేశం ముక్కలైనా ఫర్వాలేదన్న రీతిలో ఆనాడు వ్యవహరించారు. దాని ఫలితాలను నేటికీ అనుభవిస్తున్నారు. సరిగ్గా దేశ విభజన జరగక పోడం, కాశ్మీర్ విషయంలో నాన్చివేత ధోరణి, 370 అధికరణ, యుద్ధాల్లో ఓడిన పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం లాంటివన్నీ ఇవాళ మనకు గుదిబండగా మారాయి. ఆనాడే పటిష్టమైన విధానాలు అవంబించి, ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకుని, పక్కాగా విభజన ఒప్పందాలు చేసుకుని ఉంటే ఇవాళ పాక్ తీవ్రవాదం నుంచి ముప్పును ఎదుర్కొని ఉండేవారం కాదు. ఆనాటి పాలకులు దూరదృష్టి లోపం కారణంగా దేశం ఇవాళ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది.ఇకపోతే కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దయితే స్వాగతించాల్సిన కాంగ్రెస్ ఇతర పార్టీలు, ఎంఐఎం వంటి మతఛాందస పార్టీలు సంకుచిత రాజకీయాలు ప్రదర్శించాయి. ఇప్పటికీ ప్రదర్శిస్తున్నాయి. లక్షలాది మంది కాశ్మీరీ పండిట్లను ఊచకోత కోసినా, మతమార్పిళ్లు చేసినా పట్టించుకోని కాంగ్రెస్ తదితర పార్టీలు ఆర్టికల్ 370 గురించి చేసిన ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతం ఇస్తున్నాయి. ఈ విషయంలో ఉగ్రవాదులకు అండ దక్కుతుందంటే అది మన పార్టీలు అవంబిస్తున్న రాజకీయ వైఖరి అని చెప్పక తప్పదు. తాజాగా కాశ్మీర్‌లో నరమేధం అన్నది కేవలం... ఉగ్రదాడిగా చూడరాదు. పనిగట్టుకుని హిందువులే లక్ష్యంగా చేసిన దాడి. ఇది ముస్లిం ఉగ్రవాదుల పనే అయినా...ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం దీనిని ఖండించాలి. ఇలాంటి మతఛాందసాన్ని ఒప్పుకోబోమని ఉగ్రవాదులకు సందేశం ఇవ్వాలి. అలా చేయకుంటే వారి నిజాయితీ లేనివారుగా గుర్తించాలి. ముందుగా మనదేశంలో ఉన్న ముస్లిం పార్టీలు, ఎంఐఎం లాంటి పార్టీలు ఇందుకు బహిరంగా ప్రకటనలు చేసి ఉగ్రవాదుల దుశ్చర్యలను నిలదీయాలి. నిరసించాలి. పాలకపక్షంగా ఉన్న ఫరూక్ అబ్దుల్లా పార్టీ, మెహబూబా ముఫ్తీ పార్టీలు కూడా అసవరమైన నిరసన ప్రదర్శనలు చేయాలి. పాక్ తీరును ఎండగట్టాలి. కానీ పాక్ పాటపాడే వీరు అలా చేస్తారని అనుకోవడం భ్రమే అవుతుంది. కశ్మీర్ భూమిపై మరోసారి భారతీయుల ముఖ్యంగా హిందువలను లక్ష్యంగా చేసుకుని చేసిన దాడిని ఏ మాత్రం క్షమించరాని నేరంగా చూడాలి. కాశ్మీర్‌లోనే కాదు..

దేశంలో ఉగ్రవాదుల చర్యలను ఉపేక్షించరాదు. శాంతి వచనాలు పలకుతూ పోతే వారికి బుద్ధి రాదు. సెలవుల్లో ఆహ్లాదంగా గడుపుదామని పహల్గామ్ సందర్శించ డానికి వెళ్లిన పర్యాటకులు లక్ష్యంగా ముష్కర మూక జరిపిన దాడిని ఒక్క ఖండనతో వదిలిపెట్టరాదు. కొత్తగా పెళ్లయిన జంటలు ఆనందంగా కాలక్షేపం చేద్దామని వెళితే భర్త కాటికి చేరగా భార్య గూడు చెదరి కన్నీరు మున్నీరయ్యింది. ఇప్పటివరకు కాశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన అతిపెద్ద ఉగ్రవాద దాడిగా దీనిని పరిగణిస్తున్నారు. ఇందులో 28 మంది మరణించిన తీరు ఉగ్రవాదుల రాక్షస కాండకు నిదర్శనంగా చూడాలి. కాందహార్ విమానం హైజాక్ చేసినప్పుడు కూడా ఇలాగే ఉగ్రమూకలు ఎందరినో పొట్టన పెట్టుకున్నారు. పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్ర కార్యకలాపాలు సాగిస్తున్న 'లష్కరే తయ్యిబా' అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ దాడికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని స్పష్టమయ్యింది. కాల్పుల అనంతరం సమీప అడవుల్లోకి పారిపోవడంతో భద్రతా సిబ్బంది వారికోసం గాలిస్తున్నారు. అయితే.. ఇప్పుడు ఈ దాడి వెనక పాకిస్థాన్ హస్తం ఉందన్నదానికి అనుమానాలు అక్కర్లేదు. మనదేశంలో ఏ దాడి జరిగినా దాని మూలాలు అక్కడే ఉంటున్నాయి. ఇటీవల దాయాది దేశంపాక్ ఆర్మీచీఫ్ అసిమ్ మునీర్ మళ్లీ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. అది తమ జీవనాడి అని, దానిని మర్చిపోలేమని వ్యాఖ్యానించారు. విదేశాల్లో నివసిస్తోన్న పాకిస్థానీయులంతా దేశ రాయబారులు. మీరు ఉన్నతమైన భావజాలం, సంస్కృతికి చెందినవారనే విషయాన్ని మర్చిపోకూడదు. మీరు మీ పిల్లలకు పాక్ స్టోరీ చెప్పాలి. హిందువులతో పోలిస్తే మనం భిన్నమని మన పూర్వీకులు భావించారు. మన సంస్కృతి, ఆచార సంప్రదాయాలు, ఆశయాలు భిన్నం. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది వేసింది. ఈ దేశం ఏర్పాటు– కోసం మన పూర్వీకులు ఎంతో పోరాడారు. ఈ స్టోరీని తర్వాత తరాలకు చెప్పడం మర్చిపోవద్దు. అప్పుడే వారికి పాకిస్థాన్‌తో ఉన్న బంధం దృఢంగా ఉంటుందంటూ చేసిన వ్యాఖ్యలు ఏ రకంగా ఉగ్రవాదాన్ని ప్రేరేపించేదిగా ఉంది. నిజానికి భారత్‌లో వీరంతా ఎక్కడి వారు...ఎందుకు హిందువులతో పోరాడారు అన్న చరిత్ర కూడా చెప్పివుంటే బాగుండేది. ఓ రకంగా భారత్‌లో ఉగ్రదాడికి ఆర్మీ చీఫ్ మునీర్ వ్యాఖ్యలు ఊపిరి పోశాయని చెప్పాలి. అలాగే కశ్మీర్ గురించి మాట్లాడుతూ.. ఈ విషయంలో మా వైఖరి స్పష్టం. కశ్మీర్ సోదరులను మేం అలా వదిలేయం అంటూ బీరాలు పలికారు. నిజానికి కాశ్మీర్ చరిత్ర,భారతదేశ చరిత్ర తెలియని మూర్ఖుడుగా అతడిని గుర్తించాలి. మొత్తంగా పాక్ ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలు చేసిన వారంలోపే దాడి జరిగిందన్నది గుర్తించాలి. దీంతో పాకిస్థాన్ సైన్యం, పాక్ ప్రభుత్వంపై కూడా అనుమానాలు బలపడుతున్నాయి. ఈ దాడికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాదులను నిందిస్తూ భారతదేశం వైపు నుంచి ఇప్పటివరకు ఎటువంటి అధికారిక వ్యాఖ్య వెలువడ నప్పటికీ.. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ముందుగానే స్పందించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు భారత ప్రభుత్వం లేదా భారత సైన్యం ఈ దాడిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ.. ఈ ఉగ్రదాడితో పాకిస్థాన్ కు ఎటువంటి సంబంధం లేదు. ఇదంతా ఆదేశంలో పుట్టిందే. భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆ దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉద్యమాలు, విప్లవాలు జరుగుతున్నాయి. ఒకటి కాదు, రెండు కాదు.. డజన్ల కొద్దీ ఉద్యమాలు జరుగుతున్నాయి. నాగాలాండ్ నుంచి కాశ్మీర్ వరకు, దక్షిణాన ఛత్తీస్‌గఢ్, మణిపూర్ లాంటి ప్రదేశాలన్నింటిలోనూ భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ వరుస ఘటనలు చూస్తుంటే పాకిస్థాన్‌పైనే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంగా ఈ నరమేధంతో మనం మరింత అప్రమత్తం కావాలి. ఉగ్రవాదుల ఏరివేతలో మరితం కఠినంగా ఉండాలి. బుజ్జగింపు రాజకీయాలు చేసే పార్టీలను ప్రజలు నిలదీయాలి. కాశ్మీర్ 370 ఆర్టికల్ గురించి మాట్లాడే కాంగ్రెస్, ఎంఐఎం , అబ్దుల్లా పార్టీలను ఎండగట్టాలి. ప్రజలు ఒక్కటిగా నిలబడి బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వాలి.

# లష్కరే తోయిబాకు కొత్త ముసుగు

## - ద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఏర్పాటు వెనక పాక్ హస్తం - తాజా దాడితో మరోమారు టిఆర్‌ఎఫ్ దుశ్చర్య

**శ్రీనగర్,ఏప్రిల్23:** పహల్గాంలోని బైసరన్‌లో ఉగ్రదాడి చేసి పర్యాటకులను పొట్టనబెట్టుకున్న 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్)' కొత్తగా ఏర్పాటైందే. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఈ సంస్థ ఏర్పడింది. తొలుత ఆన్‌లైన్‌లో ఉగ్ర కార్యకలాపాలను నిర్వహించేది. ఆ తరువాత 6 నెలల్లోగా లష్కరే తోయిబా వంటి పలు ఉగ్ర సంస్థల సభ్యులను తీసుకుని భౌతిక గ్రూపుగా ఏర్పాటైంది. దీని వెనుక పాకిస్థాన్ హస్తం ఉంది. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్‌ఐనే టీఆర్‌ఎఫ్‌ను సృష్టించిందని నిఘా వర్గాల సమాచారం. లష్కరే తోయిబా నుంచి ప్రపంచం దృష్టిని మళ్లించడానికి ఈ టీఆర్‌ఎఫ్‌ను ఏర్పాటు చేయించినట్లు చెబుతున్నారు. లష్కరే తోయిబా ఉగ్ర కార్యకలాపాల కారణంగా 2018లో నిషేధిత దేశాల జాబితాలో పాకిస్థాన్‌ను ఆర్థిక చర్యల టాస్క్‌ఫోర్స్ చేర్చింది. దీంతో పాక్ దిద్దుబాటు– చర్యల్లో భాగంగా టీఆర్‌ఎఫ్‌ను ఏర్పాటు చేయించిందనన్న అనుమానాలు ఉన్నాయి. 2019లో ఏర్పాటైనప్పటి నుంచి టీఆర్‌ఎఫ్ దాడులకు దిగుతోంది. కశ్మీర్ ప్రాంతంలో ఉనికిని చాటుకోవాలని ప్రయత్నిస్తోంది. దీంతో 2023లో టీఆర్‌ఎఫ్‌ను ఉగ్రసంస్థల జాబితాలో భారత్ చేర్చింది. టీఆర్‌ఎఫ్‌ను సృష్టించింది షేక్ సజ్జాద్ గుల్ అలియాస్ షేక్ సజ్జాద్. అతడు కశ్మీరీ మిలిటెంటు–. శ్రీనగర్‌లో ప్రముఖ జర్నలిస్టు అయిన షుజాత్ బుఖారీ, అతడి భద్రతా సిబ్బంది ఇద్దరిని 2018 జూన్ 14వ తేదీన హతమార్చడానికి కుట్ర పన్నింది సజ్జాదే. ఉగ్ర కార్యకలాపాల కారణంగా ఉపా చట్టం కింద సజ్జాద్‌ను ఉగ్రవాదిగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గతంలో అతడు లష్కరే తయ్యిబా కమాండర్‌గా పని చేశాడు. టీఆర్‌ఎఫ్‌లో పనిచేసే వారిలో సాజిద్ జాట్, సలీం రెహ్మానీ ఉన్నారు. వీరిద్దరూ గతంలో లష్కరేలో పనిచేసిన వారే. అన్ని మతాలకు చెందిన వ్యక్తులను టీఆర్‌ఎఫ్ లక్ష్యంగా చేసుకుంటుంది. ఆ సంస్థ దాడులు చేసిన వారిలో కశ్మీరీ పండిట్లు, సిక్కులు, హిందువులు, ముస్లింలు ఉన్నారు. 2020 ఏప్రిల్ 1న నియంత్రణ రేఖ వెంబడి కుప్వారాలోని కేరన్ సెక్టార్‌లో నాలుగు రోజులపాటు– ఎదురు కాల్పులు జరిగినప్పుడు తొలిసారిగా టీఆర్‌ఎఫ్ పేరు వెలుగులోకి వచ్చింది. అక్టోబరు 30న దక్షిణ కశ్మీర్‌లోని కుల్గాంలో ముగ్గురు భాజపా కార్యకర్తలను టీఆర్‌ఎఫ్ ఉగ్రవాదులు హతమార్చారు. నవంబరు 26న శ్రీనగర్‌కు సమీపంలోని లాయేపోరా ప్రాంతంలో 2 రాష్ట్రీయ రైఫిల్స్‌పై దాడి చేసిన టీఆర్‌ఎఫ్ ఉగ్రవాదులు దానిని చిత్రీకరించారు. ఇద్దరు సైనికులకు కాల్చి చంపారు. 2023 ఫిబ్రవరి 26న పుల్వామాలో సంజయ్ శర్మ అనే కశ్మీరీ పండిట్‌ను టీఆర్‌ఎఫ్ ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. 2024 అక్టోబరు 20న గండేర్‌బల్‌లోని సోన్‌మార్గ్‌లో ఒక వైద్యుడు, ఆరుగురు వలస కార్మికులను ఉగ్రవాదులు హతమార్చారు. తమ గురించి చర్చించుకోవాలని, తాము బలంగా ఉన్నామని చెప్పుకోవడానికి ఈ ఉగ్రమూక పనిచేస్తోంది. తాజా మారణహోమం కూడా ఇందులో భాగమే.

# క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్

## 52వ పడిలోకి లిటిల్ మాస్టర్



**ముంబయి,ఏప్రిల్23:** భారత క్రికెట్ దిగ్గజం, ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను సొంతం చేసుకున్న సచిన్ టెండూల్కర్ అంటే తెలియని వారు ఉండరు. పిన్న వయసులోనే క్రికెట్లోకి అడుగు పెట్టిన సచిన్ ఎన్నో ఉన్నత శిఖారుల అధిరోహించాడు. భారతరత్నను అందుకున్నాడు. ఇప్పటికీ పిల్లలంతా బ్యాట్ చేతపబడితే సచిన్‌లాగా ఫీలవుతుంటారు. ఈ నెల 24తో 52వ పడిలోకి సచిన్ ప్రవేశించబోతున్నాడు. క్రికెట్‌లో ఎన్నో మైలురాళ్లను అధిగమించి తన పేరుపై లెక్కలేనని రికార్డులు రాసుకున్న సచిన్ బర్త్ పుట్టిన రోజు అభిమానులకు చాలా ముఖ్యమైన రోజు. భారత క్రికెట్ చరిత్రలో సచిన్ లేకుండా పేజీ లేదు. సచిన్ పుట్టిన రోజు సందర్భంగా అతని గురించి అనేక ఆస్తకర విషయాల్లో కొన్ని ... ఫిబ్రవరి 1988లో సచిన్ టెండూల్కర్-వినోద్ కాంబ్లీ కలిసి 664 పరుగుల రికార్డు భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. పోటీ క్రికెట్‌లో ఇదే అత్యధిక భాగస్వామ్యం. ఆ మ్యాచ్‌లో సచిన్ 326 పరుగులతో అజేయంగా నిలిచాడు. నవంబరు 1989లో 16 ఏళ్ల వయసులో సచిన్ కరాచీలో పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగు పెట్టాడు. అయితే తరువాత ఏడాది అంటే ఆగస్టు 14, 1990లో ఓల్డ్ మాంచెస్టర్‌లో జరిగిన టెస్టులో సచిన్ తొలి సెంచరీ నమోదు చేశాడు. 1996 వన్డే ప్రపంచకప్‌లో 523 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 24 ఫిబ్రవరి 2010లో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డేలో అజేయంగా 200 పరుగులు చేశాడు.

# అరుదైన వ్యక్తిత్వం పోప్ ఫ్రాన్సిస్ సొంతం

## ప్రపంచ శాంతి కోసం తపించిన మానవతావాది



**రోమ్,ఏప్రిల్23:** మానవతావాదిగా పోప్ ఫ్రాన్సిస్‌ది సమకాలీన ప్రపంచంపై చెరగని ముద్ర వేశారు. వాటికన్ సిటీలో ఉండే మతపెద్దలు ఎప్పుడూ ప్రపంచశాంతిని కోరుకునే వారే. మత ఛాందసం ఎక్కడా వారు తమ ఛాయలకు రానీయరు. తాము ఫలానా మతానికి పెద్దలమైనా.. సర్వమానవాళిని కోరుకునే వారుగానే నిలిచారు. ఈ క్రమంలో మరో అడుగు ముందుకు వేసి ప్రపంచ శాంతితో పాటు, ప్రజల పక్షాన నిలిచిన పోప్‌గా ఫ్రాన్సిస్ పేరు గడించారు. కేవలం మాటలకే కాకుండా ప్రపంచ శాంతి కోసం తనవంతుగా ప్రయత్నం చేశారు. అందుకే పోప్ ఫ్రాన్సిస్ విలక్షణ వ్యక్తిత్వాన్ని ప్రశంసిస్తూ విశ్వవ్యాప్తంగా సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలే మరణించిన పోప్ ఫ్రాన్సిస్ అత్యంత సామాన్య జీవితం నుంచి వచ్చి పోప్ స్థాయికి ఎదిగారు. అర్జెంటీనాలోని బ్యూనస్ ఎయిర్స్ వలస వచ్చిన ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన జార్జ్ మారియో బెర్గోగ్లియో నైట్‌క్లబ్ బౌన్సర్‌గా జీవితాన్ని ప్రారంభించారు. సొసైటీ ఆఫ్ జీసస్‌లో చేరి కాథలిక్ ప్రీస్ట్ నుంచి అత్యున్నత పోప్ పదవిని చేపట్టడానికి పేదల పట్ల కరుణ, దయ, వినమ్రతే ప్రధాన కారణం. అర్జెంటీనా నుంచి తొలుత బాధ్యతలు చేపట్టిన వ్యక్తిగా చరిత్రకెక్కిన ఆయన తన పేరును పేదల కోసం పాటుపడిన సెయింట్ ఫ్రాన్సిస్‌లోని ఫ్రాన్సిస్‌గా మార్చుకోవడం మానవత్వానికే తన ప్రాధాన్యత అని చాటిచెప్పారు. విలాసవంతమైన రాజభవనాల్లో, అడుగడుగునా హంగు ఆర్భాటాలతో జీవించే మత పెద్దలందరికీ ఫ్రాన్సిస్ భిన్నం. జీవితాంతం నిరాడంబరతను చాటిచెప్పడమే గాకుండా ఆచరించి చూపాడు. వృద్ధులు, ఖైదీల కాళ్లు కడిగి ముద్దుపెట్టుకోవడం అణగారిన వర్గాలకు సన్నిహితంగా, అండగా ఉండాలనే తపనను గుర్తు చేస్తుంది. వాటికన్‌లో తన తొలి ఈస్టర్‌కు ముందుగా ఇటలీ ద్వీపకల్పమైన లాంపెడుసాను ఎంపిక చేసుకోవడమే కాదు... 88వ ఏట... తీవ్ర అస్వస్థతతో ఉన్నా, తన మరణానికి ముందురోజున ఈస్టర్ నాడూ సామాన్యులను కలుసుకోవడం ఆయన విశిష్టత. యూరప్ చేరుకునేందుకు వేలాదిమంది శరణార్థులు ప్రవేశించే లాంపెడుసాను ఎంచుకోవడం ప్రపంచీకరణ పేదల పట్ల చూపే ఉదాశీనతకు నిరసన. ప్రమాదకరంగా సముద్ర ప్రయాణాలు చేస్తూ మరణిస్తుండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వాతావరణ మార్పుల వల్ల పేద దేశాలకు జరుగుతున్న అన్యాయానికి ధనిక దేశాలదే బాధ్యత అని కుండబద్దలు కొట్టి పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి అమెరికా బయటకు రావడాన్ని నిరసించిన తీరు ఆయనలోని మానవతావాదిని గుర్తు చేస్తుంది. అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రసంగించిన తొలి పోప్ కూడా ఫ్రాన్సిసే. భూమిని, ప్రకృతిని, వాతావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రపంచంలోని అత్యంత ధనిక దేశానిదేనని నిస్సంకోచంగా చెప్పారు. మెక్సికోకు వ్యతిరేకంగా సరిహద్దు గోడను ట్రంప్ తన తొలి విడత పదవీ కాలంలో నిర్మించడం క్రైస్తవ విరుద్ధమైన చర్య అంటూ ఖండించారు. ఇటీవల శరణార్థులను అమానవీయంగా సంకెళ్లు వేసి తరలించడంపైనా గళమెత్తారు. ప్రపంచ దేశాల మధ్య సయోధ్య, ప్రేమ, సత్సంబంధాల పెంపులోనూ ఆయన ముద్ర ఉంది. అమెరికా, క్యూబాల మధ్య చారిత్రక సయోధ్యకు, కొలంబియాలో శాంతికి తన వంతు ప్రయత్నాలు చేశారు. మత బోధకులు పిల్లల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడటంపై సమాజానికి క్షమాపణ చెబుతూనే... వారి పట్ల, అవినీతికి పాల్పడిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం ఆయన ప్రత్యేకత. మరణ శిక్షను, పచ్చి మితవాద భావజాలాన్ని నిరసించారు. యుద్ధాలను మానవతకు ఓటమిగా నిర్వచించడంతోపాటు– మూడో ప్రపంచయుద్ధం తప్పదంటూ హెచ్చరించారు. యుద్ధాలు, అరాచకాల వల్ల కాందిశీకులుగా మారిన వారికి కాథలిక్ సంస్థల ద్వారా సహాయాన్ని అందించే పక్రియను చేపట్టారు. ఇజ్రాయిల్, పాలస్తీనా, ఉక్రెయిన్ తదితర దేశాల అత్యున్నత స్థాయి బృందాలతో మాట్లాడి, యుద్ధాలను ఆపివేయాలంటూ శాంతి సందేశాన్నిచ్చారు. రోమన్ కాథలిక్‌లలో ఉన్నత స్థానాల్లో పురుషులకే స్థానం కల్పించే సాంప్రదాయానికి స్వస్తి పలికి, అనేక మంది మహిళలకు ఉన్నత స్థానాలిచ్చారు. పోప్‌గా లభించే అధికారాన్ని అనుభవించడం కన్నా, సామాన్య ప్రజల కష్టసుఖాలు తనవిగా భావించి, సమాజానికి మేలు చేయాలని భావించిన ఆయన కాథలిక్ సమాజానికే కాదు, మత పెద్దలందరికీ ఆదర్శనీయంగా నిలిచారు. తన 88వ ఏట మరణించినా, ఆయన ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉండిపోతారు.

# అఘోరీకి లింగ నిర్ధారణపరీక్షలు

## న్యాయమూర్తి ఆదేశాలు

**సంగారెడ్డి,ఏప్రిల్ 23:** చీటింగ్ కేసులో అరెస్టయిన అఘోరీకి సంగారెడ్డి జైలు అధికారులు షాక్ ఇచ్చారు. ఆడ, మగ తేలకుండా ఏ బ్యారక్‌లోనూ ఉంచలేమంటూ అధికారులు తేల్చి చెప్పారు. అఘోరీని తిరిగి పంపించిన సంగారెడ్డి జైలు అధికారులు.. లింగ నిర్ధారణ జరిగితే గాని ఇక్కడ ఉంచుకోలేమని స్పష్టం చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు డాక్టర్ల వైద్య పరీక్షల అనంతరం లింగ నిర్ధారణ జరిగే అవకాశం ఉంది. పరీక్షల తర్వాత చంచల్ గూడ జైలుకు తరలించే అవకాశం ఉంది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీని పోలీసులు ఎట్టకేలకు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101